## క్లుప్తంగా

### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె.కృష్ణ రాష్ట్రస్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్ పోటీలకు ఎంపికై నట్లు హెడ్మాస్టర్ సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

### ఎన్నిక

ములుగు : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా కొయ్యడ లక్ష్మిని ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పెద్దబోయిన దేవేంద్ర ప్రకటించారు. జిల్లాకేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర నాయకుడు ఇల్లందుల సుధాకర్ లక్ష్మిని అభినందించారు. కార్యక్రమంలో గుగ్గిళ్ల జయ, పారనందుల విజయ, ప్రవళిక, అన్నంపల్లి వసంత, గద్దం సుకన్య, ల్యాడ ప్రేమలక్ష్మీ, మాదరి రాజక్క, ఫైమా సుల్తానా, లత, కొడారి విజయ, రజిత, సాంబలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### గుడుంబాను నిర్మూలించాలి

కన్నాయిగూడెం : గుడుంబా నిర్మూలనకు చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేష్ అన్నారు. ఇందుకు మహిళలు నడుంబిగించి ముందుకు రావాలని కోరారు. బుధవారం ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ మండలాన్ని గుడుంబా రహిత మండలంగా నిర్మిద్దామన్నారు.

### ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

ములుగు రూరల్ : జీఓ 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉప్పస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండలంలోని రాంచంద్రాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి నూతన పీఆర్సీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం కనకరాజు, సంఘం మండల అధ్యక్షుడు వైనాల స్వామి, దిలీప్, ఆగయ్య, రాజయ్య, అరుణకుమారి, సునితాదేవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### క్యాలెండర్ ఆవిష్కరణ



గోవిందరావుపేట : పీఆర్‌టీయూటీఎస్ గోవిందరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో 2025సంవత్సరం నూతన క్యాలెండర్, డైరీని బుధవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆ శాఖ మండల అధ్యక్షుడు కణతల నాగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి పాడియా తులసిరామ్, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కాటం మల్లారెడ్డి, మండల విద్యాధికారి గొంది దివాకర్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఈరునాయక్, అన్నపూర్ణ, శ్రీరాములు, రాజేందర్, కేశవరావు, పోతురాజు, రాజరామ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 'మధ్యాహ్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'



రేగొండ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కార్మికురాలు పద్మ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఎంఐఎస్ నరేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా చార్జీలను పెంచితేనే భోజనం అందించడం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులకు వడ్డించేందుకు ప్రభుత్వమే నేరుగా కోడిగుడ్లు సరఫరా చేయాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మి, భాగ్య ఉన్నారు.

### సరస్వతి విగ్రహ తయారీ రాతికి పూజలు



కాళేశ్వరం : మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో మే 15నుంచి 26వ తేదీవరకు జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా జ్ఞాన తీర్థం (వీఐపీ ఘాటు) వద్ద ఏర్పాటు చేస్తున్న సరస్వతీ మాత విగ్రహం తయారీకి అధికారులు తమిళనాడులోని మహాబలిపురం వెళ్లారు. బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాలతో దేవాదాయశాఖ స్థపతి వల్లీనాయగం, కాళేశ్వరం ఆలయ ఈఓ ఏ.మారుతి, సూపరింటిండెంట్ శ్రీనివాస్‌లు సరస్వతీమాత విగ్రహం తయారు చేసే రాతికి ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. వారి వెంట అసిస్టెంట్ స్థపతి గణేశ్ పాల్గొన్నారు.

# బస్టాండ్ లేదు.. బస్సు రాదు!

- వాజేడుకు రాని బస్సులు
- ఉపయోగపడని ఉచిత బస్సు సౌకర్యం
- దృష్టి సారించని స్థానిక మంత్రి సీతక్క



ప్రైవేట్ వ్యక్తులు నిర్మించిన బస్ షెల్టర్

వాజేడు: మండల కేంద్రమైనప్పటికీ వాజేడులో బస్టాండ్ లేదు.. బస్సు రాదు. దీంతో ఇక్కడి ప్రజలు ఎక్కడికి వెళ్లాలన్నా తిప్పలు తప్పడంలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వాజేడు మండలం ఏర్పడింది. వాజేడు మండలానికి బస్ డిపోనే వస్తుందని అందుకు ప్రణాళికలను సిద్ధం చేశారని గతంలో ప్రచారం జరిగింది. కానీ సమీప మండలమైన ఏటూరునాగారానికి రూ 6.28 కోట్లతో బస్ డిపో రావడంతో వాజేడు మండలానికి బస్టాండ్ నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వాజేడుకు చెందిన దంతులూరి ప్రవీణ్ మృతి చెందిన సమయంలో ఆయన కుటుంబ సభ్యులు అతని మృతికి చిహ్నంగా బస్ షెల్టర్‌ను నిర్మించారు.

**అప్పట్లో భద్రాచలం నుంచి..**

నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నేడు ములుగు జిల్లాలో ఉన్నప్పటికీ వాజేడు మండలానికి బస్టాండ్ లేకపోగా కనీసం బస్సు సౌకర్యం కూడా లేకుండా పోయింది. గతంలో ఖమ్మం జిల్లాలో ఉన్నప్పుడు భద్రాచలం డిపో నుంచి సుమారుగా 25 బస్సులు వచ్చేవి. అలాంటిది ఒక్కొక్కటిగా తగ్గిస్తూ నేడు కళాశాల విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం మాత్రమే బస్సులు వచ్చే పరిస్థితి నెలకొంది. వాజేడు మండలాన్ని తొలుత జయశంకర్ భూపాలపల్లి, ఆపై ములుగు జిల్లాల్లో కలిపారు. నాటినుంచి బస్సులు పూర్తిగా ఆగిపోయాయి. దీంతో ప్రయాణికులు బస్సులు ఎక్కాలంటే ఏటూరునాగారం, జగన్నాథపురం వెళ్లాల్సిన దుస్థితి.

**ఉపయోగపడని ఉచిత బస్సు సౌకర్యం**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వాజేడు మండలానికి ఉపయోగపడడం లేదు. మండలానికి బస్సులు రాకపోవడంతో ఇక్కడి మహిళలు ఈ సౌకర్యానికి దూరమయ్యారు. కేవలం దూర ప్రాంతాలకు వెళ్లిన సమయంలో మాత్రమే ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడుతుంది.

**పట్టించుకునే వారే లేరు**

బస్టాండ్, బస్సులు కావాలని అటు ప్రభుత్వాన్ని, ఇటు అధికారులను కోరే వారే లేరు. రాష్ట్రంలోని ప్రతీ పల్లెకు ఆర్టీసీ బస్సులు తిరుగుతున్నప్పటికీ వాజేడు మండలంలో మాత్రం బస్సులు కానరావు. కనీసం బస్టాండ్ ఉండి ఉంటే ఏటూరునాగారం, భద్రాచలం, వెంకటాపురం(కె), చర్ల మండలాలకు వెళ్లే బస్సులు బస్టాండ్‌కు వచ్చే అవకాశం ఉండేది.

**దృష్టి సారించని మంత్రి**

గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ములుగు జిల్లాలో పర్యటిస్తున్నప్పటికీ.. వాజేడు, వెంకటాపురం(కె) మండలాల్లో మాత్రం అడపాదడపా మాత్రమే పర్యటిస్తున్నారు. ఈ ప్రాంత ప్రజల కోసం బస్టాండ్ ఎంత అవసరమో గుర్తించి మంజూరు చేయించాల్సిన బాధ్యత మంత్రిపై ఉంది. వాజేడు మండలం భద్రాచలం నియోజకవర్గంలో ఉండటంతో ఎమ్మెల్యేగా తెల్లం వెంకట్రావ్ ఉన్నారు. బస్టాండ్ కావాలని వాజేడు మండల ప్రజల తరఫున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఆయనపై ఉందని త్వరలో బస్సు సర్వీసులు వచ్చేలా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**మంత్రి సీతక్క సహకరించాలి**



వాజేడు మండల కేంద్రంలో బస్టాండ్‌ను మంజూరు చేయించడంతోపాటు బస్సులు నడిచేలా మంత్రి సీతక్క దృష్టి సారించాలి. బస్సులు రాకపోవడంతో ఆటోల్లో వెళ్లాల్సి వస్తుంది. బస్ డిపో మంజూరు చేస్తే వాజేడుకు బస్సుల కొరత ఉండదు.

– యాలం సుబ్బయ్య, మండలవాసి

# గ్రామసభల పేరుతో కాంగ్రెస్ మోసం

- ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య



మాట్లాడుతున్న దుర్గం రమణయ్య

ఎస్ఎస్‌తాడ్వాయి : ప్రజాపాలన అంటూ గ్రామసభల పేరుతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య విమర్శించారు. బుధవారం మండలంలోని నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుల ఎన్నికకు ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభల పేరుతో ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. నార్లాపూర్ గ్రామ కమిటీ సభ్యులుగా పత్తి గోపాల్ రెడ్డి, అజ్మీరా రతన్ సింగ్, ఇస్రం కృష్ణంరాజు, నల్లమొక్క లక్ష్మీనర్సయ్య, ముల్కం సమ్మయ్య, గోపాలపురం సతీష్,, సహోదర్, సుభాష్‌రెడ్డి, రాజు, సాంబశివరావును, నర్సాపూర్ పరిధి కమిటీ సభ్యులుగా పాయం కన్నయ్య, ముక్తి రామారావు, వట్టం శోభన్ బాబు, మంకిడి రవి, గోగు నరేష్, గుండెబోయిన సుధాకర్, విద్యాసాగర్, యాప సత్యంలను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లయ్య, సమన్వయ కమిటీ సభ్యులు కాక లింగన్న, రేగ నర్సయ్య, రామసహాయం శ్రీనివాసరెడ్డి, పైడిపల్లి అశోక్, గద్దం అరుణ పాల్గొన్నారు.

# సీపీఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



పస్రాలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మల్లారెడ్డి తదితరులు

గోవిందరావుపేట : సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సోమ మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పస్రాలో గల పార్టీ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 28 వరకు సీపీఎం రాష్ట్ర మహాసభలు సంగారెడ్డిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో రైతులు, కూలీలు, నిరుద్యోగులు, పేదలు, అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. చిట్టిబాబు, రాజేష్, ఆదిరెడ్డి, నాగరాజు, ఉపేంద్రచారి, రాజేశ్వరీ, అశోక్, గణేష్, మహేష్ పాల్గొన్నారు.

# గ్రామసభను ఎంపీడీఓ ఆఫీస్‌లో నిర్వహించాలి



వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏటూరునాగారం : ఏటూరునాగారంలో ఈనెల 24వ తేదీన నిర్వహించనున్న ప్రజాపాలన గ్రామసభను ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించాలని బీఆర్ఎస్ మండల నాయకులు ఖాజాపాషా, తుమ్మ మల్లారెడ్డి, చంద్రబాబు ఎంపీడీఓ రాజ్యలక్ష్మిని కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆమెకు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రజాపాలన గ్రామ సభ క్రాస్‌రోడ్డులోని గిరిజన భవన్‌లో నిర్వహిస్తే 1-వార్డు నుంచి క్రాస్‌రోడ్డుకు 4 కిలోమీటర్ల దూరం ఉంటుందని, దానివల్ల ప్రజలు దూరభారంతో రాలేకపోతారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ కార్యాలయం లేదా ఎంపీడీఓ కార్యాలయం, జెడ్పీఉన్నత పాఠశాలలో నిర్వహించాలని కోరారు. ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో జాడి భోజారావు, రామకృష్ణ, బాసాని శేఖర్, కొండాయి చిన్ని, మాదరి రాంబాబు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలు అందేలా చూడాలి

- బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా బుచ్చయ్య



మాట్లాడుతున్న పల్లా బుచ్చయ్య

ఏటూరునాగారం : కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదవారికి పూర్తిస్థాయిలో అందేలా నాయకులు, కార్యకర్తలు చూడాలని బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా బుచ్చయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 4వ వార్డు దళిత గిరిజన కాలనీలో బీజేపీ సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం పనిచేయాలన్నారు. ఈనెల 26న దళిత, గిరిజన వాడల్లో జాతీయ జెండాలను ఎగురవేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వినుకోలు చక్రవర్తి, గండెపల్లి సత్యం, వావిలాల జనార్దన్, గాడిచర్ల రాజశేఖర్, అటిక నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## మంద కృష్ణమాదిగపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు



వాజేడులో..

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కర్ణాకర్ మాదిగ

ములుగు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్ఎస్ తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన పసుల రామ్మూర్తిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కర్ణాకర్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు మాదిగ బుధవారం ఎస్పీ డాక్టర్ శబరీష్‌కు ఫిర్యాదు చేశారు. రామ్మూర్తి మాదిగల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వీరితో పాటు జాతీయ నాయకుడు ఇరుగు పైడి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్‌మాదిగ, నాయకులు రాంబాబు మాదిగ, దూడపాక రాజు మాదిగ, కార్తీక్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

**చర్యలు తీసుకోవాలి**

వాజేడు : మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరంగా చర్యలను తీసుకోవాలని కోరుతూ బుధవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్నం స్వామి ఆధ్వర్యంలో వాజేడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో పేట సమ్మాలు, రవి, రాకేష్ తదితరులున్నారు.

# సెమినార్‌ను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జాగృతి నాయకులు

ములుగు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కవిత ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న గణతంత్ర భారత–జాగృత భారత్ సెమినార్‌ను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు మాడ హరీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట బుధవారం సెమినార్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. 16 అంశాలపై సెమినార్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అంతటి రాము గౌడ్, నాజర్‌ఖాన్, గునిగంటి హరీశ్, చీకటి గణేష్, గన్నెర్ల సందీప్, పొద్య చంటి, చిర్ర శివ, నవీన్, సందీప్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి, పునరావాస పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

ములుగు: ప్రభుత్వం తరఫున దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ప్రవేశపెట్టిన దివ్యాంగుల ఉపాధి, పునరావాస పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి శిరీష బుధవారం ఒక ప్రకటనలో కోరారు. 21 నుంచి 55 సంవత్సరాల వరకు ఉండి కనీసం 40శాతంపైన దివ్యాగత్వం ఉండి గ్రామీణ ప్రాంతాలలో ఆదాయ పరిమితి 1.5లక్షలు, పట్టణ ప్రాంతాలలో రూ. 2లక్షల ఆదాయం కలిగిన వారు అర్హులని తెలిపారు. నేటి(గురువారం) నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా రూ.50వేల సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని వివరించారు.

# నమస్తే పెడితేనే పథకాలు వస్తాయా..?

- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు
- రెండో రోజు కొనసాగిన గ్రామసభలు
- అర్హుల జాబితాల్లో మాజీ ప్రజాప్రతినిధుల పేర్లు
- జిరాక్స్ ప్రతుల ధరలు పెంచిన మీసేవ, జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు

తెల్లబట్టలు(దుస్తులు) వేసుకుని తిరుగుతూ.. నమస్తే పెట్టేటోళ్లకే ప్రభుత్వ పథకాలు ఇస్తారా.. మాలాంటి పేద మధ్యతరగతి ప్రజలకు ఇవ్వరా.. అంటూ మంగపేట మండలంలో నిర్వహించిన గ్రామసభలో జ్యోతి అనే మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం జిల్లా వ్యాప్తంగా రెండోరోజు నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు అధికారులు, ప్రభుత్వ తీరుపై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హుల జాబితాల్లో అనర్హులకు స్థానం కల్పించారంటూ అధికారులను నిలదీశారు. ఇదిలా ఉండగా.. దరఖాస్తు చేసుకునేందుకు జిరాక్స్ పేపర్ల కోసం జనం ఎగబడుతుండడంతో జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు జిరాక్స్ రేట్లు పెంచడం గమనార్హం.

– సాక్షి నెట్‌వర్క్



మంగపేట గ్రామసభలో అధికారులను ప్రశ్నిస్తున్న మహిళ జ్యోతి



వాజేడు: అయ్యవారి పేటలో..



ఏటూరునాగారం: మాట్లాడుతున్న రాహుల్‌వర్మ



ఏటూరునాగారం: శివాపురంలో గ్రామసభ..



ఎస్ఎస్‌తాడ్వాయి: మీసేవ కేంద్రం వద్ద..

## మైనర్లు డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం..



ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్సై తాజొద్దీన్, విద్యార్థులు

ఏటూరునాగారం : మైనర్లు డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని ఎస్సై తాజొద్దీన్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు పోలీసులు, విద్యార్థులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఏటూరునాగారం గ్రామంలో వాహనదారులకు విద్యార్థులకు, యువకులకు, ప్రజలకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీవిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిల్ట్ కార్మికులకు బెనిఫిట్స్ అందించాలి

- సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్



మాట్లాడుతున్న ప్రసాద్

ములుగు : కమలాపురంలోని బిల్ట్ పరిశ్రమ కార్మికులకు వేతనాలు, బెనిఫిట్స్ అందించిన తర్వాతే ఫ్యాక్టరీని ఇతరులకు అప్పగించాలని సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ అన్నారు. జిల్లాకేంద్రంలో బుధవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కంపెనీ నష్టాల్లో ఉందని 2014లో యాజమాన్యం లాకౌట్ చేసిందని, 2015 నుంచి 2020 వరకు కార్మికుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా, లేబర్ కోర్టును ఆశ్రయించినా జడ్జిమెంట్లకు విరుద్ధంగా వ్యవహరించి కార్మికులను ద్రోహం చేసిందని విమర్శించారు. సమావేశంలో నాయకులు పల్లెబోయిన స్వామి, బానోత్ నరసింహ, నాంపల్లి స్వామి, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

- శ్రీపాదట్రస్టు చైర్మన్ శ్రీనుబాబు



బహుమతులు ప్రదానం చేస్తున్న బాధ్యులు

కాళేశ్వరం : క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలని శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. బుధవారం లేతకరి రాజబాపు–రమ్యలు నిర్వహించిన శ్రీపాదరావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. రాజకీయ నాయకులు, పోలీసులు, రిపోర్టర్‌లంతా ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడారు. అనంతరం టోర్నీ విన్నర్ మాజాలెవన్ జట్టుకు రూ.10,116, రన్నర్ పూస్కుపల్లి టైగర్స్ జట్టుకు రూ.5,116 నగదు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. మహదేవపూర్ మండలానికి మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడి మినీ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## గ్రామసభల్లో వైద్యశిబిరాలు



వైద్యశిబిరం నిర్వహిస్తున్న డాక్టర్లు

వాజేడు : మండలంలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో బుధవారం వైద్యసిబ్బంది డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. గ్రామ సభల సమయంలో ప్రజలు అస్వస్థతకు గురైతే వెంటనే వైద్యం చేయడంతో పాటు మందులను ఇచ్చారు. ఈ వైద్యశిబిరాలను మండల ప్రత్యేకాధికారి సర్దార్ సింగ్, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు పరిశీలించారు. వైద్యాధికారి మధుకర్, కోటిరెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.